శివారు గ్రామాల్లో ఎలుగుబంటి కలకలం

విశాలాంధ్ర-జామి: మండలంలోని శివారు గ్రామాలైన కిర్ల, గొడుకొమ్ము ప్రాంతాలలో ఎలుగుబంటి సంచరిస్తోందని తెలియడంతో మండలంలో కలకలం ఏర్పడింది. రెండు రోజులక్రితం కొట్యాడ పొలాలలో నుంచి జామిమండలంలోని పొలాలలోకి వచ్చినట్లుగా వీడియో వైరల్ అయింది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు భయాందోళణకు గురవుతున్నారు. కళ్ళాల్లోకి ఒంటరిగా వెళ్ళేందుకు, రాత్రి పూట కళ్లాలలో నిద్రించేందుకు భయపడు తున్నారు. ఇదిలా వుండగా మండలంలోని ఆయా గ్రామాలలో సంచరిస్తున్న ఎలుగుబంటిని పట్టుకుని జూకు అప్పగించాలని కోరుతూ మాజీ జెడ్పిటిసి బండారుపెదబాబు జిల్లా అటవీశాఖ అధికారికి వినతిపత్రం అందజేసారు.

అటల్ ఇన్నోవేషన్ మిషన్ ద్వారా... విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలి

జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్

విశాలాంధ్ర-విజయనగరం: అటల్ ఇన్నోవేషన్ మిషన్‌ను పూర్తిస్థాయిలో, మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ కోరారు. జిల్లా స్థాయి ఏటిఎల్ సమీక్షా సమావేశం కలెక్టరేట్ సమావేశమందిరంలో బుధవారం జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ అటల్ ఇన్నోవేషన్ మిషన్ గురించి వివరించారు. విద్యార్థులకు నూతన అభ్యాస విధానాలకోసం 2016లో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం జిల్లాలో 42 పాఠశాలలను ఎంపిక చేశామని, వీటిలో 36 ప్రభుత్వ, 6 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హబ్ అటల్‌గా ఎంపికైన ధర్మవరం పాఠశాల ల్యాబ్ ఇన్‌ఛార్జి రమేష్ మాట్లాడుతూ కార్యక్రమం అమలును పవర్‌పాయింట్ ద్వారా వివరించారు. నాలుగు ఏళ్లలో 65 ప్రాజెక్టులను చేశామని, వాటిలో 5 ప్రాజెక్టులు జాతీయ బహుమతులు గెలుచుకున్నాయని, ఒకదానికి పేటెంట్ దక్కిందని తెలిపారు. వివిధ పాఠశాలల ప్రతినిధులు మాట్లాడుతూ మిషన్ అమలు చేస్తున్న విధానాన్ని, సమస్యలను తెలిపారు. జెసి కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, పరిశోధనాత్మక దృక్పథాన్ని, సృజనాత్మకతను పెంపొందించేందుకు అటల్ ఇన్నోవేషన్ మిషన్ దోహదపడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని అటల్ ల్యాబ్స్‌ను పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ల్యాబ్‌లను తనిఖీ చేయాలని సూచించారు. ప్రతీ మంగళవారం జరిగే ఆన్‌లైన్ క్లాసులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించు కోవా లని కోరారు. ఇంజ నీరింగ్, మెడికల్, ఫార్మా కళాశాలల ప్రొఫెసర్లతో, విద్యా ర్థులకు గెస్ట్ లెక్చర్లు ఇప్పించాలని సూచిం చారు. అదేవిధంగా విద్యార్థులకు శిక్షణతో పాటు, పోటీ వడే విధంగా తీర్చిదిద్దాలని, ఎక్కడ సాంకేతిక పోటీలు జరిగినా వారిని పాల్గొనే టట్లు చేయాలని చెప్పారు. అలాగే విద్యార్థులకు పాఠాలు మరింత సులువుగా అర్థం అయ్యేందుకు వీలుగా తెలుగులో తర్జుమా చేసేందుకు సైన్స్ అసిస్టెంట్లు కృషి చేయాలని జెసి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు కె.వెంకటరమణ, మోహనరావు, జిల్లా సైన్సు కో-ఆర్డినేటర్ ఎం.కృష్ణారావు, హెడ్‌మాష్టర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు, సైన్స్ ల్యాబ్ ఇన్‌చార్జిలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కలక్టరేట్ లో నేడు అల్లూరి జయంతి వేడుకలు

డివిజినల్, మండల, గ్రామస్థాయిలో జరపాలి

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: జూలై 4 వ తేదీన అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 9.30 గంటలకు జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు, కలెక్టరేట్ ప్రాంగణంలో నున్న కార్యాలయాల అధికారులు సిబ్బంది ఈ వేడుకలకు హాజరుకావాలని ఆదేశించారు. అదే విధంగా అన్ని జిల్లా, డివిజినల్, మండల, గ్రామస్థాయి కార్యాలయాల్లోనూ అల్లూరి జయంతి వేడుకలను నిర్వహించాలని సర్కులర్ విడుదల చేసారు.

7 న విజయనగరం జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ది విజయనగరం చదరంగం అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో ఈ నెల 7వ తేదీ ఆదివారం విజయనగరం జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించ నున్నామని టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఎన్ బంగారు బాబు పేర్కొన్నారు .ఈరోజు ఉదయం టోర్నమెంట్ కు సంబంధించి ఆహ్వాన ప్రతులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ తో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ .పోటీలో పాల్గొనేందుకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని తెలియజేశారు .ఏడో తేదీ ఉదయం 9 గంటలకు ఉడా కాలనీ బంగారమ్మ గుడి దగ్గరలో గల ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు 0-7,-0-9, 0-11,0-13, 0-15,0-17,0-19 వయస్సు గల గ్రూపులలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు ఉంటాయని అన్నారు పూర్తి వివరాలకు 9100469919 నెంబర్ (టి సన్నీ మాస్టర్) కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఈపు విజయ్‌కుమార్, సముద్రాల గురు ప్రసాద్, ఎస్‌విఎస్ రామకృష్ణ ,ఆర్ వి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

6న రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర-గరివిడి: ప్రపంచ జునోసిస్ దినోత్సవ సందర్భంగా ఈ నెల 6 శనివారం రోజున ఉదయం 9 గంటలకు గరివిడి పశువైద్య కళాశాలవారు పెంపుడు జంతువులకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలను వేయనునున్నామని కళాశాల అసోసియేట్ డీన్ డా. మక్కెన శీను తెలిపారు. కావున, ఈ సదవకాశాన్ని గరివిడి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పణుకువలస స్కూల్ ను ఎంఈఓ త్రినాధరావు తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో బుధవారం పణుకువలస ఎమ్‌పిపి స్కూల్ ను ఎమ్ఈఓ జే. త్రినాధరావు పరిశీలించారు. స్కూల్ యొక్క అసెంబ్లీ ను, విద్యార్థుల హాజరును, విద్యార్థుల కు కిట్ ల పంపిణి ని పరిశీలించారు. విద్యార్థుల అకాడమీక్ లెవెల్స్ ని, విద్య ప్రవేశ ఆక్టివిటీస్ ఇంప్లిమెంటషన్ ను తనిఖీ చేశారు. రికార్డ్ లను పి. ఎమ్ పోషణ తయారీ ని, వర్క్ బుక్స్ కరెక్షన్ ను, సిలబస్ ఎంతవరకు పూర్తి అయింది అని తనిఖీ చేశారు. త్రాగు నీటి సౌకర్యాలను మరియు మరుగుదొడ్లు ను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.

ఐక్య ఉపాధ్యాయ సంఘ సమావేశం

విశాలాంధ్ర-భోగాపురం: ఐక్య ఉపాధ్యాయ సంఘము భోగాపురం మండల శాఖ సమావేశం బుధవారం నిర్వహించారు. నూతనంగా ఏర్పడిన నూతన ప్రభుత్వానికి ఐక్య ఉపాధ్యాయ సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో కాకినాడలో జరగనున్నఐక్య ఉపాధ్యాయ సంఘ స్వర్ణోత్సవ సంబరాలకు అందరు సహకరించాలని తీర్మానించారు. అలాగే పాఠశాల లకు గుది బండగా ఉన్న 117 జి ఒ ను వెంటనే రద్దు చెయ్యాలని అన్నారు. అక్రమ బదిలీలు, వెబ్ ఆధారిత ఉపాధ్యాయ బదిలీలు రద్దు చేసి పూర్వ పద్ధతి లో బదిలీలు కొనసాగించాలని పేర్కొన్నారు. వేతన సవరణ కమిషన్ నివేదిక కి ముందే మధ్య అంతర భృతి వెంటనే ప్రకటించాలని , పెండింగ్ బకాయులు చెల్లించాలని సంఘ ఉప కమిటీ సమావేశంలో తీర్మానించి ఆమోదించారు. ఈ సమావేశంలో లో సంఘ గౌరవ అధ్యక్షులు పి.ప్రకాశరావు అధ్యక్షులు పి. చంద్రశేఖర్. ప్రధాన కార్యదర్శి ఏ. వైకుంఠరావు. ఖజానాధికారి కె.శ్రీనివాసరావు బెహరా, సీనియర్ నాయకులు ఈ. రాములప్పుడు, జిల్లా కార్యదర్శి కె. ప్రసాదరావు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళాను సన్మానిస్తున్న మంత్రి

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పోలేట్ బ్యూరోసభ్యులు కిమిడి కళావెంకట రావును రాజాం లో గల వారి స్వగృహంలో రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు చీపురుపల్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో పాటు గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావులు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న పలు సాగు త్రాగునీటి ప్రాజెక్టుల పై చర్చించినట్లు సమాచారం.. జిల్లాలో ఉన్న సమస్యల పట్ల వాటి పరిష్కార మార్గాల పట్ల చర్చించినట్లు తెలిసింది. జిల్లా సమస్యల పట్ల తీసుకోవాల్సిన చర్యలు అధిష్టానంతో చర్చించాల్సిన సమస్యల పట్ల ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం.

7న జిల్లా ఓపెన్ చెస్ టోర్నీ

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం చదరంగం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ ఆదివారం విజయనగరం జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఎన్ బంగారు బాబు పేర్కొన్నారు . టోర్నమెంట్ కు సంబంధించి ఆహ్వాన ప్రతులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీలో పాల్గొనేందుకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని తెలియజేశారు 7వతేదీ ఉదయం 9 గంటలకు ఉడా కాలనీ బంగారమ్మ గుడి దగ్గరలో గల ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు 0-7,-0-9, 0-11,0-13, 0-15,0-17,0-19 వయస్సు గల గ్రూపులలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు ఉంటాయని అన్నారు. పూర్తి వివరాల కోసం 9100469919 నెంబర్ (టి సన్నీ మాస్టర్) కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఈపు విజయ్ కుమార్ , సముద్రాల గురు ప్రసాద్, ఎస్ వి ఎస్ రామకృష్ణ ,ఆర్ వి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

లెండిలో ఇంగ్లీష్ ప్రావీణ్యత, విదేశ విద్యా అవకాశాలపై వర్క్‌షాప్

విశాలాంధ్ర-డెంకాడ: లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలోని ఇంగ్లీష్ లాంగ్వేజ్ కమ్యూనికేషన్ స్కిల్స్ (ఈ ఎల్ సి ఎస్) ల్యాబ్‌లో ప్రఖ్యాత ఐరిష్ స్కాలర్ డేవిడ్ ఫాలన్ హోస్ట్‌గా విచ్చేసి, విదేశాలలో విద్యావకాశాలను పొందడంలో ఆంగ్ల భాషా ప్రావీణ్యం యొక్క కీలక పాత్రపై ప్రసంగించారు. ఈ కార్యక్రమం ఇన్‌స్టిట్యూట్‌లోని లాంగ్వేజ్ ల్యాబ్‌లో జరిగింది. డేవిడ్ ఫాలన్ ఐర్లాండ్‌లోని సంస్థలపై ప్రత్యేకంగా ప్రాధాన్యతనిస్తూ యూరప్‌లోని వివిధ విశ్వవిద్యాలయాల గురించి తన విస్తృత పరిజ్ఞానాన్ని పంచుకున్నారు. విద్యావిషయక విజయాన్ని సాధించడంలో మరియు విదేశాలలో విద్యావకాశాలను పొందడంలో బలమైన కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరిస్తూ భారత దేశంలో విద్యార్థుల సంయమనాన్ని కొనియాడాడు. 21 వ శతాబ్దంలో వస్తున్న మార్పులకు ధీటుగా ఇంజినీరింగ్ విద్యావిధానం మారబోతుందని అందుకు తగినట్లుగా ఉన్నత విద్యను అభ్యసించాలని అయన చెప్పారు. అతని ప్రావీణ్యత మరియు అవగాహనను రంగరించి అంతర్జాతీయంగా తమ అధ్యయనాలను కొనసాగించాలని కోరుకునే విద్యార్థులకు విలువైన మార్గదర్శకత్వాన్ని చేశారు. లియో గ్లోబల్ ఓవర్సీస్, వైజాగ్ డివిజన్ సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. లెండి ఇనిస్టిట్యూట్‌ల వైస్ ప్రిన్సిపాల్ మరియు సీనియర్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ డాక్టర్ హరిబాబు తమ్మినేని పాల్గొని డేవిడ్ ఫాలన్, కు కృతజ్ఞతలు తెలియచేశారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అంకితభావంతో కృషిచేసిన టీమ్ ఇంగ్లీషు విద్యార్థులను డాక్టర్ తమ్మినేని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఈ ఓ వైజాగ్ బ్రాంచ్ మేనేజర్ వాసవి కోన మరియు అన్ని విభాగాధిపతులు పాల్గొనగా, శ్రావణి, జ్యోత్స్న, రేవతి, రెజ్వాన్ రాజా కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. కార్యక్ర మంలో అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

మా వేతన బకాయిలను చెల్లించేందుకు చర్యలు తీసుకోండి

మంత్రి కొండపల్లికి

భీమసింగి సుగర్స్ కార్మిక, సిబ్బంది వినతి

విశాలాంధ్ర-జామి: భీమసింగి సహకార చక్కెర కర్మాగారంలో పనిచేస్తున్న సిబ్బంది, సీజనల్, అన్‌సీజనల్ ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది అంతా కలిసి బుధవారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కలిసారు. ముందుగా శు భాకాంక్షలు తెలిపిన అనంతరం ఉద్యోగులంతా తమ సమస్యలను వివరించారు. మండల టీడీపీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామి నాయుడు ఆధ్వర్యంలో వెళ్ళిన వీరంతా తమ వేతనాలకు సంభందించి గత ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. అనేక మందికి వేతనాలు రాలేదని, పలు రకాల బకాయిలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేసారు. తమకు న్యాయం చేయాలని, తమ బకాయిలను చెల్లించే విదంగా కృషి చేయాలని కోరారు. వెంటనే స్పందిం చిన మంత్రి శ్రీని వాస్ ఈవిషయమై కర్మాగార ఎండి విక్టర్‌రాజుకు ఫోన్‌లో మాట్లాడారు. కర్మాగారంలో ఏఏ విభాగాలలో ఎంతమందికి బకాయిలు చెల్లింపులు చేయాలో మొత్తం జాబితాను తనకు అందజే యాలని ఆదేశిం చారు. కార్మికుల, సిబ్బంది చెల్లింపు లపై తాను ముఖ్యమంత్రితో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి హామీ పట్ల ఉద్యోగులు, కార్మికులు సంతోషం వ్యక్తం చేసారు.

తాటిపూడి గురుకుల బాలికల పాఠశాలను మంత్రి కొండపల్లి ఆకస్మిక సందర్శన

విశాలాంధ్ర-గంట్యాడ: విజయనగరం జిల్లా గంట్యాడ మండలంలో గల బాలికల ప్రభుత్వ గురుకుల పాఠశాలను ఎమ్మెస్ ఎంఇ సర్ఫె ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పాఠశాల సంఘం అధ్యక్షులు పురం అప్పారావు ఈశ్వరరావు వెంకటరమణ తో కలసి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు సరఫరా చేస్తున్న మెనూ వివరాలను అడిగి పరిశీలించి స్వయంగా తెలుసు కున్నారు. మెనూలో పేర్కొన్న ప్రకారంగా విద్యార్థులకు నాణ్యతతో కూడిన మంచి ఆహారము క్రమం తప్పకుండా అందించాలని మంత్రి ఆదేశించారు. కరెంటుపోయిన సంద ర్భంగా విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా చూడాలన్నారు. జనరేటర్ ఉన్నను అది పనిచేయడం లేకపోవడంతో వాటికి తక్షణమే మరమ్మతులు చేయాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఇతర మౌలిక వసతులు గురించి కూడా ప్రస్తావించి వాటి మెరుగుదలకు దోహదపడే చర్యలను సూచించారు పడుతున్నటువంటి ఇక్కట్లను వ్యక్తిగతంగా విద్యార్థులతో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఇకపై నుంచి గురుకుల పాఠశాలలో విద్యార్థులు గాని విద్యాభివృద్ధి గాని విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన గాని ఏ రకమైన ఇక్కట్లు పునరావృతం కాకూడదని, అలాగే ఏ రకమైన సమస్యలు ఉన్నను తనకు తెలియపరచిన పరిష్కారం చేయుటకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే ద నని మరియు విద్యా ప్రమాణాలు మరింత మెరుగుగా సాధించాలని అన్నారు.

ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే మురళిమోహన్

విశాలాంధ్ర-రాజాం: రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ బుధవారం రాజాం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం లో మొదటిసారిగా ప్రజా దర్బార్ కార్య క్రమం నిర్వహించేం దుకు విచ్చేసిన ఆయనకు ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాసరావు, ఆఫీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. తదనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి రాజాం మండలంలో ఉన్న పరిసర గ్రామల ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను ప్రజా దర్బార్ నిర్వ హించిన ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కు విన్న వించారు. అందరి సమస్యలను విని ఆయా సమస్యలను సత్వర పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ హామీ ఇచ్చారు. ప్రజా దర్బారులో వచ్చిన వినతి పత్రాలను సంబంధిత అధికారులకు పంపాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తో పాటు సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సేవే మాకు పెద్ద వ్యసనం

ఎమ్మెల్యే బేబి నాయన

విశాలాంధ్ర-బాడంగి: ప్రజా సేవే మాకు పెద్ద వ్యసనం అని బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు పుస్తకాల కిట్స్ పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మందికి ఏదో ఒక వ్యసనం ఉంటుందని, మాకు మాత్రం ప్రజలకు సాహిత్యం చేయడం అలవాటు చేసుకున్నమన్నారు, పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తూందన అన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యా పై త్వరలో శాఖల పరంగా సమిక్ష సమావేశం నిర్వహించ నున్నమన్నారు. అనంతం ప్రతి సమస్య పరిష్కారం చేస్తామన్నారు.అనంతరం విద్యార్థులకు పుస్తకాల కిట్స్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మూనాయుడు, మాజీ ఎంపిపి బొంతలు త్రినాథరావు, జడ్పీ టీసీ రామారావు, డిప్యూటీ డిఇఓ మోహన రావు, హెచ్ ఎం సత్యనారాయణ, ఎంఇఓ రాజేశ్వరి,మనుగడ సర్పంచ్ శివుడు నాయుడు,బాడంగి సర్పంచ్ కండి రమేష్,ఎంపిటీసీ దేవరపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

6న కామ్రేడ్ గంటి ప్రసాదం 11వ సంస్మరణ సభ జయప్రదం చేయండి

పీకేస్ జిల్లా అధ్యక్షుడు తమటాల అప్పలనాయుడు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం మహారాణి పేట ,సింగారపు వీది కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో కామ్రేడ్ గంటి ప్రసాదం సంస్మరణ 11వ వర్ధంతి సభ ను జయ ప్రదం చేయాలని ప్రగతి శీల కార్మిక సమైక్య జిల్లా అధ్య క్షుడు కార్యదర్శులు టమటాల అప్పలనాయుడు, రాయితీ సత్యం లు ఆధ్వర్యంలో గోడ పత్రికలు విడుదల చేశారు. కార్యక్రమానికి కార్మిక సంఘాలు కార్మికులు కామ్రేడ్ గంటి ప్రసాదం అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి ఆర్థిక చేయూతని అందించాలని కోరారు. కార్యక్రమంలో పీకేఎస్ నాయకులు, అన్నమ నాయుడు కన్నం నాయుడు, కామినాయుడు, నల్లి తవిటి నాయుడు, పిల్ల లక్షణరావు పాల్గొన్నారు.

కొట్యాడ-తలారి-కిర్ల మీదుగా విజయనగరం బస్సు పునరుద్దరణ

విజయనగరం కి ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, డిపో మేనేజర్ కె.రమేష్ తో కలిసి శృంగవరపుకోట నుండి కొట్యాడ, తలారి, కిర్ల, అలమండ సంత మీదుగా విజయనగరానికి ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు కిర్ల గ్రామం లో పూజలు చేసి ఎమ్మెల్యే జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సుఖం, సురక్షిత ప్రయాణానికి పేరొందిన ఆర్టీసీ బస్సులను ఆదరించి సంస్థ అభివృద్ధికి దోహద పడవలసినదిగా ఈ ప్రాంత ప్రజలను అభ్యర్థించారు. అంతే కాకుండా బస్సును ఏర్పాటు చేసినందుకు ఆర్టీసీ ఉన్నతాధికారులను అభినందించారు. డిపో మేనేజర్ కె. రమేష్ మాట్లాడుతూ ఈ బస్సును వినియోగించుకొని విద్యార్థులు, ప్రజలు, వ్యాపారస్తులు, ఇతర ప్రయాణికులు సౌకర్యవంతమైన ప్రయాణం చేయవలసినదిగా కోరారు. మరలా బస్సును పునరుద్దరణ చేసినందుకు స్థానిక ప్రజలు, నాయకులు అందరూ ఎమ్మెల్యే లలితకుమారి, డిపోమేనేజర్ రమేష్ ని అభినందించారు. కాగా ఈ బస్సు ప్రతిరోజూ శృంగవరపుకోట నుంచి ఉదయం 05.45 నిమిషాలకు బయలు దేరి కొట్యాడ తలారి, జట్టేటి వలస నుండి జామి మీదుగా విజయనగరం వెళ్లి తిరిగి విజయనగరం నుంచి ఉదయం 07.30 కు మళ్లీ 15.15 కు బయలు దేరి అదే రూటులో శృంగవరపుకోట చేరుతుందని, అలాగే ఉదయం 09.15 కు, 17.30 కు శృంగవరపుకోటలో బయలు దేరి కొట్యాడ, తలారి, కిర్ల, అలమండ సంత మీదుగా విజయనగరం వెళ్లి తిరిగి విజయనగరంలో 11.20 కు మరియు 19.15 కు బయలు దేరి అదే రూటులో శృంగవరపుకోట చేరును. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినగా డిపో మేనేజర్ కె. రమేష్ కోరారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డు తప్పనిసరి : ఎమ్మార్వో

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని కౌలు రైతు సోదరులందరికీ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని డెంకాడ మండల అధికారి రామారావు తెలిపారు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2024-25 : రైతు సోదరులకు ఈ సంవత్సరం ఖరీఫ్ మరియు రబీ పంట కాలానికి సంబంధించి పొలం కౌలుకు సాగు చేసే ప్రతి రైతు సోదరులు కూడా తప్పనిసరిగా రెవిన్యూ శాఖ వారు జారీ చేసే " కౌలు గుర్తింపు కార్డు (సి సి ఆర్ సి) " తప్పనిసరిగా తీసుకోవాలి. కోరారుఈ గుర్తింపు కార్డు తీసుకుంటే మాత్రమే ఈ సంవత్సరం కౌలు దారులకు పంట నమోదు చేయడానికి వీలు ఉంటుంది. పంట నమోదులో పేరు నమోదు అయితే మాత్రమే ప్రభుత్వం వారు అందించే పథకాలు భూ యజమానులతో పాటుగా కౌలు రైతులకు కూడా వర్తిస్తాయి. సిసిఆర్‌సి అర్జీ కొరకు కావలసినవి సొంత రైతు పొలం పాస్‌బుక్ / 1 బి జిరాక్స్ జిరాక్స్, సొంత రైతు ఆధార్ కార్డు జిరాక్స్, కౌలు రైతు ఆధార్ కార్డు జిరాక్స్, కౌలు రైతు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు-3, కౌలు కార్డ్ అప్లికేషన్, కౌలు గుర్తింపు కార్డ్ వల్ల ఉపయోగాలు, కౌలు రైతులకు (బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లకు మాత్రమే) రైతు భరోసా కి (అన్నదాత సుఖీ భవ) కి, అర్హులు అవుతారు. పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికైనా, 'పంట నష్టం జరిగినప్పుడు నష్టపరిహారం పొందటానికైనా, పంటల భీమా పొందటానికైనా అర్హులు. విషయాల మీద ఏవైనా సందేహాలు ఉంటే మీ సంబంధిత వీఆర్వో ని కానీ, రైతు భరోసా కేంద్రంలో ఉండే వి ఏ ఏ ని కానీ సంప్రదించగలరు. కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి టి నిర్మల సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

ముడిసరకు కొరత వల్లే జూట్ మిల్ తాత్కాలిక మూత

శ్రామిక సంఘం అధ్యక్షులు చిక్కాల గోవింద

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ముడిసరకు కొరత, మార్కె టింగ్ ఇబ్బందుల వల్లే మిల్లు తాత్కాలికంగా మూసివేశారని నెల్లిమర్ల జ్యూట్ మిల్ శ్రామిక సంఘం అధ్యక్షులు చిక్కాల గోవింద వెల్లడించారు. ప్రధాన కార్యదర్శి బేతా అప్పారావుతో కలిసి నెల్లిమర్లలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిల్లు యాజమాన్యం యూనియన్ ని సంప్రదించి ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. అయితే రిటైర్డ్ మెంట్ కార్మికులకు జారీ చేసిన 130 చెక్కులకు సంబంధించిన డబ్బులు బ్యాంకులో జమచేయాలని, పూర్తిస్థాయిలో జూట్ ఏర్పాటు చేసుకుని కార్మికులకు ఆరు రోజులు పని కల్పిస్తేనే విధులకు హాజరవుతామని యాజమాన్యానికి తేల్చిచెప్పామని వెల్లడించారు. ముడిసరకు కొరత, అలాగే ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్డర్లు రాకే గత్యంతరం లేక మిల్లును తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు యాజమాన్యం నోటీసు బోర్డులో పేర్కొందని చెప్పారు. మిల్లు ఎప్పటి నుంచి తిరగనుందో ఈనెల 13న యాజమాన్యం నోటీసు బోర్డులో పెడుతుందని తెలిపారు. పైషరతులకు యాజమాన్యం ఒప్పుకుంటేనే కార్మికులు విధులకు హాజరవుతారని అన్నారు. విలేకరుల సమావేశంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రెడ్డి సన్యాసినాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రపు సత్యనారాయణ, మెంబరు సముద్రపు అప్పారావు పాల్గొన్నారు.

కౌలురైతుల గుర్తిపు కోసమే సదస్సులు

వ్యవసాయ శాఖ ఎవో కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-జామి: మండలంలోని సాగు చేస్తున్న కౌలురైతులను గుర్తించి ప్రభుత్వ సహకారం అందిం చేందుకు ప్రత్యేక సదస్సులను ఏర్పాటు చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన జామిలో కౌలు రైతుల గుర్తింపు, అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన రైతులతో సమావేశమయ్యారు. కౌలు రైతు గుర్తింపు కోసం భూయజమానినుంచి ఫారం-1బితోపాటుకైలురైతు ఆరధార్‌కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈనెల 3నుంచి 10 వతేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు బ్యాంకు ద్వారా రుణాలను అందజేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో విఆర్‌వోలు హరినాథ్, క్రిష్ణ, శ్రీనివాస్, ఎవోలు పాల్గొన్నారు.

సచివాలయం రైతు భరోసా ఆరోగ్య కేంద్ర భవనాలను ప్రారంభించిన మంత్రి కొండపల్లి

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలం మదనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం రైతు భరోసా ఆరోగ్య కేంద్రాలను ఎం ఎస్ ఎం ఈ సేర్ఫ్ ఎన్నారైవ్యహారాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారంప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలను రైతులందరూ వినియోగించుకోవాలని బూసార పరీక్ష నివేదిక ఆధారంగా పంటను ఎంపిక చేసుకొని పంట వేయడం వలన ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పీరు బండిహైమావతి జడ్పిటిసి వర్రి నరసింహమూర్తి మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు గ్రామపంచాయతీ సర్పంచ్ అప్పారావుఆర్డీవో ఎంవి సూర్యకళ జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రాజా మండల టిడిపిపార్టీ అధ్యక్షుడు భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గరివిడిలో కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆకస్మిక తనిఖీ

- కోనూరులో పి.హెచ్.సి., జెడ్పీ హైస్కూల్ పరిశీలన
- ఆసుపత్రిలో ప్రసవాలు జరగకపోవడంపై అసంతృప్తి
- నెలరోజుల్లో పనితీరు మెరుగుపడాలని వైద్యాధికారులకు ఆదేశాలు
- హైస్కూలులో మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా
- విద్యార్థులతో సంభాషించి వారి పరిజ్ఞానం తెలుసుకున్న కలెక్టర్
- పాఠశాల నిర్వహణపై సంతృప్తి

విశాలాంధ్ర-గరివిడి: జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు ఏవిధంగా సేవలు అందుతున్నాయనే అంశాలను తెలుసుకునే నిమిత్తం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ బుధవారం నుంచి క్షేత్రస్థాయి పర్యటనలకు శ్రీకారం చుట్టారు. ముందుగా వైద్య, విద్యాశాఖల పనితీరుపై పరిశీలన చేశారు. దీనిలో భాగంగా గరివిడి మండలంలో పర్యటించి కోనూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి ఆయా సంస్థల ద్వారా అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రసవాలు, ఓ.పి. తనిఖీలు, మందుల సరఫరా, పరికరాల వినియోగం వంటి వివిధ అంశాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ, వైద్యుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ నెలరోజుల్లో తమ పనితీరు మెరుగుపరచుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. నెలరోజుల తర్వాత కూడా పనితీరు మెరుగుపడకపోతే చర్యలు తప్పవని స్పష్టంచేశారు. పిహెచ్‌సిలో ప్రసవాల గురించి కలెక్టర్ ఆరా తీయగా ఎంతగా వారిని ప్రోత్సహిస్తున్నా ఇక్కడ ప్రసవాలకు గర్భిణీలు ఎవరూ ముందుకు రావడం లేదని చీపురుపల్లి సి.హెచ్.సికే వెళ్లి అక్కడ ప్రసవాలు చేసుకునేందుకే మొగ్గుచూపుతున్నారని వైద్యాధికారి వెంకట రమణమ్మ వివరణ ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని కలెక్టర్ నెలరోజుల్లోగా ఇక్కడ ప్రసవాలు నమోదు కావాలని స్పష్టంచేశారు. లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆసుపత్రిలో ఫిజియోథెరఫీ కోసం సరఫరా చేసిన పరికరాలు దుమ్ము పట్టి వుండటాన్ని గమనించి వాటిని ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించారు. వాటిని వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. ఓ.పి.నమోదు రిజిష్టర్‌ను పరిశీలించి ఓ.పి. సంఖ్య తక్కువగా వుండటంపై కలెక్టర్ ఆరా తీశారు. ఒక వైద్యుడు మాత్రమే ఓపి ఎందుకు చూస్తున్నా రని ఇద్దరూ ఓ.పి.తనిఖీలు చేయాలని స్పష్టంచేశారు. లేబొరేటరీని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలను వాటి వినియోగంపై ఆరా తీశారు. ప్రభుత్వం ఇక్కడి పి.హెచ్.సి. కోసం ఎంతో వైద్య పరీక్షలు నిర్వహించే అధునాతన పరికరాలను మంజూరు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగం కావడం లేదని పేర్కొన్నారు. మందులు నిల్వచేసే స్టోర్‌ను పరిశీలించి మరికొద్ది రోజుల్లో గడువు తీరిపోయే మందులు వుండటాన్ని గమనించి వాటిని ఇంకా స్టోర్‌లో ఎందుకు వుంచారని, అలాంటి మందులు రోగులకు ఇస్తే వారి ప్రాణాలకు ప్రమాదమని చెబుతూ స్టోర్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆసుపత్రిలో వివిధ అనారోగ్య కారణాలతో చేరిన రోగులతో మాట్లాడి వారు ఏ సమస్యలతో చేరిందీ తెలుసుకొని వారికి అందుతున్న వైద్య సహాయంపై ఆరా తీశారు.

జెడ్పీ హైస్కూల్ నిర్వహణపై సంతృప్తి

కోనూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ విద్యార్థుల విద్యావిషయ పరిజ్ఞానాన్ని పరీక్షించడంతో పాటు పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ముందుగా పదోతరగతి విద్యార్థులు వున్న గదికి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. బయాలజీ పాఠ్యపుస్తకంలో వున్న పాఠ్యాంశాలపై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పరిజ్ఞానాన్ని తెలుసుకునే ప్రయత్నం చేశారు. విద్యార్థులు సంతృప్తికరంగా సమాధానాలు ఇవ్వడంతోపాటు తమ ఉపాధ్యాయులు చక్కగా బోధన చేస్తున్నారని తెలిపారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నదీ వారిలో పదోతరగతి విద్యార్థులు ఎంతమంది వున్నారని ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, మెనూ ప్రకారం రోజువారీగా ఆయా ఆహార పదార్థాలు వండిపెడుతున్నదీ లేనిదీ ఆరా తీశారు. తమకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారని విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు. బుధవారం నాటి మెనూ పరిశీలించి గుడ్డు, బంగాళాదుంప కుర్మా, ఆకుకూర బిర్యానీ వండి పెడుతున్నదీ లేనిదీ తెలుసుకునేందుకు వంటలు చేస్తున్న ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. గుడ్లు, బంగాళాదుంప కూర, బిర్యానీ తదితర వంటకాలన్నీ నాణ్యతగా, శుచిగా మూతలు వేసి వుంచడంపై సంతృప్తి వ్యక్తంచేశారు. మధ్యాహ్న భోజనంకోసం కట్టెల పొయ్యిపై వంటలు చేయడాన్ని గమనించి గ్యాస్ పొయ్యి సరఫరా చేస్తామని వెంటనే జిల్లా పౌరసరఫరాల అధికారిని సంప్రదించాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు సరఫరా చేసిన బ్యాగులు ఇంకా వారికి పంపిణీ చేయని విషయాన్ని గుర్తించిన కలెక్టర్ ఇంకా ఎందుకు వారికి పంపిణీ చేయలేదని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడిని ప్రశ్నించారు. పదిరోజుల క్రితమే వాటిని సరఫరా చేసిరా పంపిణీలో జాప్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే విద్యార్థులకు బ్యాగులు, ఇతర కిట్లను అందజేయాలని సూచించారు. పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించి వాటిని పరిశుభ్రంగా వుంచడంపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ పర్యటనలో చీపురుపల్లి ఆర్.డి.ఓ. బి.శాంతి, డి.ఎం.హెచ్.ఓ. డా.ఎస్.వి.భాస్కరరావు, తహశీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు విరివిగా చెట్లు పెంచాలి

ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానము చుట్టూ యాబై మొక్కలను బుధవారం నాటారు. ఈ కార్యక్రమాన్ని శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యులు కోళ్ళ లలితకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికారికంగా చేపడుతున్న కార్యక్రమాలను మొక్కలు నాటడముతో ప్రారంభించడము ఆనందంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు విరివిగా చెట్లు పెంచాలని పిలుపునిచ్చారు. జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ, నియోజకవర్గంలో చేపడుతున్న పర్యావరణ కార్యక్రమాల గురించి లలిత కుమారికి తెలియజేసారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు యస్.సోమేశ్వర రావు, ఇందుకూరి సుధారాజు, సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి, మండల విద్యాశాఖాధికారులు బి.నరశింగరావు, పి.గణపతి లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు జి.జగదీశ్వర రావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వేమలి గోవింద, ఫిజికల్ డైరెక్టర్ జి.లక్ష్మణరావు, యన్.సి.సి.అధికారి ఆర్.వాసుదేవరావు, ఉపాధ్యాయులు యమ్.దుర్గ లక్ష్మి, సుభాన్ బే, యన్.కృష్ణవేణి, గురునాథం, సామాజిక అటవీ శాఖ ప్రతినిధి కొప్పాక ఈశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా భారతీయ క్రిస్టియన్ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం : వినయనగరం, మన్యం జిల్లాలలో ఇండియన్ క్రిస్టియన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించామని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా ప్రెసిడెంట్ డా. పి ప్రేమానందం ఒక ప్రకటన లో తెలియచేసారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల లో జి. కె. చర్చి పాస్టర్ రెవ. బి. ఇమ్మానుయేల్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు భోజనం వడ్డించారు. విజయనగరం పట్టణంలో వైస్ ఆర్ నగర్ లో ఎన్. టి. సి. చర్చి ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పాస్టర్లు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసి క్రీస్తు ప్రేమను చాటిన వారికీ ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీ. శ. 52 వ సంవత్సరం లో యేసు క్రీస్తు శిష్యులలో ఒకరైన సెంట్ థామస్ భారత దేశానికి వచ్చి క్రీస్తూ సువార్తను ప్రకటించి క్రీస్తు యొక్క ప్రేమను, క్షమాగుణము, త్యాగమును తెలియచేసారని చెప్పారు. మద్రాస్‌లో క్రీ.శ జూలై 3 వ తేదీన మరణించారనీ, క్రైస్తవ సెంట్ థామస్ జ్ఞాపకార్ధముగా భారత దేశమంతట సమాజ సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బిషప్. వై.బెంజ్ బాబు, రెవ. వై. ప్రశాంత్ కుమార్, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విత్తన శుద్ధి పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం కొత్త వెలగాడ గ్రామంలో రైతులందరితో వరి విత్తనాలు బీజామృతంతొ ఐ సి ఆర్ పి కే జ్యోతి రైతులందరితో విత్తన శుద్ధి పై అవగాహన కల్పిస్తూ విత్తన శుద్ధి చేయిపిస్తున్నారు. విత్తన శుద్ధి చేయుడం వలన వరి నారుకు భూమిలో ఉన్న తెగుళ్లు గాని నారు ఆరోగ్యంగా పెరగడానికి ఉపయోగపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు.

తక్షణమే ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-గజపతినగరం: ప్రభుత్వం ఉపాధి హామీ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ డిమాండ్ చేశారు మంగళవారం గజపతినగరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయంతి ప్రసాద్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

సీజనల్ వ్యాధులపై శానిటరీ కార్యదర్శులు అప్రమత్తం

రామ అప్పలనాయుడు

విశాలాంధ్ర-రాజాం : ప్రస్తుతం వర్షా కాలం కావున సచివాలయాల శానిటరీ కార్యదర్శులు చాలా అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ జె. రామప్పలనాయుడు హెచ్చరించారు. బుధవారం ఆయన శానిటరీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, డ్రైన్ల క్లీనింగ్, పారిశుద్ధ్య సేవలు, వ్యాధులు ప్రబలకుండా ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. బాధ్యతగా పనిచేయాలన్నారు. విద్యుత్ లైటింగ్ సిబ్బంది చక్కగా పనిచేయాలి మున్సిపాలిటీలో విద్యుత్ లైటింగ్ సిబ్బంది చాలా చక్కగా పనిచేయాలని కమీషనర్ చెప్పారు. ఆరుగురు సిబ్బందిని మూడు బృందాలుగా ఏర్పాటు చేసి, వారికి నిర్దేశించిన ఏరియాల పై సమీక్ష జరిపారు. ఫిర్యాదు వస్తే, వెంటనే స్పందించాలన్నారు. అలాగే, లైటింగ్ విషయంలో ఏదైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి చెప్పారు. స్థానికంగా పరిష్కారం చేయాల్సిన విషయంలో వెంటనే స్పందించాలన్నారు. సమావేశంలో ఏఈ భాగ్యలక్ష్మి, శానిటరీ ఇనెస్పెక్టర్ సిహెచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్

-అసమర్థ ఎన్టిఏ ను రద్దు చెయ్యాలి -మంత్రి రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-రాజాం : రాజాం పట్టణంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 4 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ విడుదల చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఉపాధ్యక్షులు సిహెచ్. వెంకటేష్, ఎం. వెంకటేష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ నీట్-యుజి, నీట్ పీజీ, యుజిసి నీట్ పేపర్స్ లీక్ కు కారణమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలి. దీనికి కారణమైన అధికారులనను కఠినంగా శిక్షించాలి. నీట్ ఎగ్జాం పూర్తిగా రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలి. సుప్రీం కోర్ట్ తుది తీర్పు రాకముందే జులై 6 తేదీనుండి జరబోయే నీట్ కౌన్సెలింగ్ వెంటనే నిలిపివేయాలి. ఈ లీకేజీ పట్ల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు నోరు విప్పి సమాధానం చెప్పాలి. కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించి రాజీనామా చెయ్యాలి. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష పాత పద్ధతిలో రాష్ట్ర స్థాయిలోనే నిర్వహించుకునే విధంగా రాష్ట్ర అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్స్ తో జరుతున్న ఈ దేశవ్యాప్త విద్యా సంస్థలు బందును జయప్రదం చెయ్యాలని విద్యార్థులను, విద్య సంస్థ యాజమాన్యలను, అభ్యుదయవాదులను, ప్రజలను కోరారు. పోస్టర్ ఆవిష్కరణ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణ లో జరిగింది. తదనంతరం విద్యార్థులకు ఈ నీట్ పేపర్ లీకేజీ స్కాం పై అవగాహన కలిగే విధంగా ప్రచారం చేశారు.

గ్రామ సభల ద్వారా కౌలు రైతుల గుర్తింపు

-కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ 10వ తేదీ వరకు కొనసాగింపు

-వ్యవసాయ శాఖ ఏడి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో గల చీపురుపల్లి గరివిడి గుర్ల నెల్లిమర్ల మండలాల్లో గ్రామ సభల ద్వారా కవులు రైతులను గుర్తించే కార్యక్రమం చేపడుతున్నామని చీపురుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ కోటేశ్వరరావు తెలిపారు.. గురువారం అయిన కార్యాలయం ముందు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా కౌలు రైతులను ఎంపిక చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈనెల 10వ తేదీ వరకు గ్రామాల వారిగా గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులను గుర్తించుటకు ఏర్పాట్లు పూర్తి చేశామని చీపురుపల్లి వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు ఎన్ కోటేశ్వరరావు బుధవారం విలేకరులకు తెలిపారు. కౌలు రైతులను గుర్తించి అర్హులైన రైతులందరికీ సి సి ఆర్ సి కార్డులను అందజేస్తామన్నారు. 11 నెలల కాలపరిమితి కలిగిన ఈ కార్డులను తీసుకున్న రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేయుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కౌలు రైతులు కంటే ముందుగా సంబంధిత భూ యజమానులు రుణాలు తీసుకుంటే ఆ భూములను కౌలు చేస్తున్న రైతులకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేయ లేమన్నారు. వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికే గ్రామాల వారిగా సభలను ఏర్పాటు చేయుటకు సన్నాహాలు పూర్తయి అన్నారు. ఇదిలా ఉండగా సబ్ డివిజన్ పరిధిలో 15, 106 హెక్టార్ల పరిధిలో వరి పంట సాగు కొరకు 7528 క్వింటాల వరి విత్తనాలను పంపిణీ చేయడం పూర్తయిందన్నారు. అదేవిధంగా 4444 హెక్టార్లలో మొక్క జొన్న విత్తనాలు కూడా సరఫరా చేశారు. రైతులకు సంబం ధించిన విత్తనాలు ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే డీలర్లు అమ్మాలన్నారు. నిబంధన అతిక్రమిస్తే అటువంటి డీలర్ల పైన చర్యలు తప్పదన్నారు. సబ్ డివిజన్ పరిధిలో రైతు సేవ కేంద్రాలలో 10 నుండి 15 టన్నుల వరకు ఇతలకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. సీజనల్గా అవసరమైన ఎరువులను విత్తనాలను అందుబాటులో ఉంచమన్నారు. రైతులకు అవసరమైన సూచనలు సలహాలు అందజేయుటకు రైతు సేవా కేంద్రాల ద్వారా డివిజన్ పరిధిలో తమ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు.

ఇచ్చిన మాట నిలుబెట్టుకున్న ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర-జామి: చాలామంది నేతలు ఎన్నికలకు ముందుగా ఆయా ప్రాంతాల సమస్యలపై ఇచ్చిన హామీలను మరిచిపోవడమో లేక కావాలని నిర్లక్ష్యం వహించడమో చేస్తుంటారు. కానీ ప్రజలకు తాము ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తున్నారు. ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, రాం ప్రసాద్ దంపతులు. విజయనగరం నుంచి భీమసింగి, అలమండ సంత, గొడుకొమ్ము, కిర్ల, ఆర్‌బి పురం మీదుగా కొట్యాడ, లక్కవరపుకోట, ఎస్‌కోటకు వెళ్ళేందుకు గతంలో ఒక ఆర్‌టిసి బస్సు ఉండేది. లాభాలు రావడం లేదనే కారణంతో గత ప్రభుత్వం ఈబస్సును రద్దు చేసింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మరీ ముఖ్యంతగా ఉద్యోగులు, విద్యార్థుల భాదుల వర్ణనాతీతం. ఈనేపథ్యంలో కిర్ల, ఆర్‌బిపురం, గొడుకొమ్ము నేతలు ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే దంపతులకు తమ సమస్యను వివరించారు. ఎన్నికలలో గెలిచిన అనంతరం బస్సు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నెలరోజులలో వారి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఆర్‌టి అధికారులతో మాట్లాడి ఆర్‌టిసి బస్సును వేయించారు. దీంతో బుధవారం ఆయా గ్రామాల నేతలు, ప్రజలు ఆర్‌టిసి బస్సుకు ప్రత్యేక స్వాగతం ఏర్పాటు చేసారు. అలాగే బస్సును కిర్ల వద్ద ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కిర్లకు చెందిన నేత పత్రి అప్పారావు, మండలానికి చెందిన నేతలు బండారు పెదబాబు, వర్రిరమణ, మాకిరెడ్డి శ్రీలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

రసాబాసాగా గజపతినగరం గ్రామసభ

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం గ్రామ పంచాయతీ గ్రామసభ బుధవారం ఉదయం సచివాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ నరవ కొండమ్మ గ్రామ కార్యదర్శి మంత్రి రమణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కి సంబంధించి వివిధ శాఖలకు చెందిన అధికారులు వారు వారు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు వివరించారు అనంతరం గ్రామ జనసేన నాయకులు బుర్లి రాము మాట్లాడుతూ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అడిగారు అలాగే మల్లపు చెరువు సుంద్రీకరణ ఎంత అమౌంట్ శాంక్షన్ అయింది వాటి వివరాలు తెలపాలని అడిగారు అనంతరం నాలుగో వార్డ్ మెంబర్ కలిగి పండు గత నెలలో నేను 15వ ఆర్థిక సంఘం నిధులు పై వివరణ ఇవ్వాలని వినత పత్రం ఇవ్వగా మూడు రోజుల్లో ఇస్తానని చెప్పిన మీరు ఇప్పటివరకు ఇవ్వలేదు ఈవోని అడగగా మాకు 29 నుంచి కాళీ లేదు పెన్షన్ పై బిజీగా ఉన్నామని మూడో తేదీన వేలం పాట ఉండడంవల్ల ఇవ్వలేకపోయామని రెండురోజుల్లో మీకు సమాచారం అందిస్తానని తెలిపారు అనంతరం గ్రామానికి చెందిన రేవల్ల భాస్కర్ రావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో చాలామంది ఐదు సంవత్సరాలుగా ఇంటి పన్నులు కట్టడం లేదని వాటి వివరాలు కావాలని అడిగారు. అనంతరం వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు ఈ సమావేశంలో గ్రామ వైస్ సర్పంచ్ కర్రి రాము నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విధులకు డుమ్మా కొడుతున్నా కార్మిక శాఖ కార్యాలయ సిబ్బంది పై చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం కార్మిక శాఖ కార్యాలయం సిబ్బంది విధులకు డుమ్మా కొడుతున్నారని కార్యాలయం పనులు పై వెళ్ళిన పలువురు కార్మికులకు కార్యాలయం కు తాళాలు వేసి ఉండటంతోఅధికారులుతీరుపైమండిపడుతున్నారు.గత మూడు రోజులుగా మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు బొబ్బది తవిటినాయుడు కార్యాలయం కు వెళ్ళగా సిబ్బంది ఉండటం లేదని తాళం వేసి వుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణం చుట్టు ప్రక్కల నుండి చాలామంది లేబర్ బొబ్బిలి పనికి వస్తుంటారు. వాళ్ళ సమస్యలు పట్టించుకొనే నాథుడే లేదని సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

వేలం పాట వాయిదా

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం గ్రామపంచాయతీ రోజువారి మార్కెట్ వేలం పాట రెండోసారి కూడా వాయిదా పడింది బుధవారం సాయంత్రం జరిగిన వేలంపాటలో ఈవోపీఆర్డి ఇంచార్జ్ పప్పు సుదర్శన్ గ్రామ సర్పంచ్ నరవ కొండమ్మ ఆధ్వర్యంలో జరిగింది పాటదారులు సంచాన పైడిరాజు గంట్యాడ అప్పలనాయుడు పాల్గొనగా అందులో పైడ్రాజు లక్ష యాభై వేలకు పాటగా ప్రభుత్వ వారి లక్షల 3 8 0 6 0 ధర రానందున వేలం పాటలు నాలుగవ తేదీ 11 గంటలకు వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి మంత్రి రమణ తెలిపారు.

కిమిడి కళావెంకట్రావును కలిసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-రాజాం: మాజీ మంత్రి చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావును రాజాం క్యాంప్ కార్యాలయంలో కలుసుకున్న గజపతినగరం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజయనగరం జిల్లా చాలావరకు వెనుకబడి ఉందని యువకులకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవని పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే గాని యువకులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడి ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని మంత్రు శ్రీనివాస్ అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకై సలహాలు, సూచనలు కోసం చర్చించడానికి పార్టీలో పలు పదవులు చేసి సీనియర్ కిమిడి కళా వెంకటరావును కలిసి చర్చించడానికి వచ్చినట్టు ఈ సందర్భంగా తెలియజేశారు.

జులై 10 డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి : సిటూ

విశాలాంధ్ర-బొబ్బిలి : గత ఎన్నికల్లో కార్మికులకు నష్టం చేసే విధానాలను అనుసరించిన రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించారు. దేశంలో బిజెపికి మెజార్టీని తగ్గించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు అన్నారు.మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ అమలు చేయడానికి సిద్ధపడుతుంది. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు కావడం లేదు. గత ప్రభుత్వంలో మోడీ అనుసరించిన దుర్మార్గమైన విధానాలనే మళ్లీ అమలు చేస్తున్నట్లు తమ ప్రసంగంలో కనబడుతుందని. గతంలో ఐపీసీ సెక్షన్ రద్దుచేసి భారత న్యాయ సంహిత చట్టాలను జూలై 1 నుండి అమలు చేస్తున్నారని, ఇవి భారత ప్రజానీకానికి తీవ్రమైన నష్టం 124 ఏ రద్దు చేయాలని సుప్రీంకోర్టు చెబితే రాజ ద్రోహం బదులు దేశద్రోహం గా మార్చారు. దేశంలో ప్రైవేటీకరణ కొనసాగిస్తామని చెబుతున్నారు. నగదు బదిలీకరణకు మోడీ ప్రభుత్వం సిద్ధమవుతుంది. వీటన్నిటి పైన జూలై 10 దేశవ్యాప్తంగా కోర్కెల దినంగా పాటించాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమాన్ని జయప్రదం కు అందరూ బొబ్బిలి ఎమ్మార్వో ఆఫీస్ కు రావాలని ఆశా వర్కర్లకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు లంక శాంతమ్మ, మీసాల లక్ష్మి ఆశాలు పాల్గొన్నారు.

హైస్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే విద్యాసామాగ్రి కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ విద్యార్థులకు శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి పిల్లలకు విద్యా సామాగ్రి కిట్లను బుధవారం పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని, మీరు మంచి ఉద్యోగాలు సాధిస్తే మీ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వరావు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మేజర్ పంచాయతి సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి, ఎంపీటీసీలు మజ్జి దేవి, వాకాడ సింహాచలం, స్కూల్ చైర్మన్ గోవింద్, ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి దాతలు వితరణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లిలో నూతంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప ఆలయం నిర్మాణం నిమిత్తం చీపురుపల్లిలోనీ కొత్త గవిడి వీధికి చెందిన ఎర్నేని. నానీబాబు రాణిశ్రీ కుటుంబ సభ్యులు అయ్యప్ప ఆల నిర్మాణమునకు 75 వేలు విలువ చేసి ఇసుకను ఇతరగా అందజేశారు. అలాగే చీపురుపల్లి మండలం వంగపల్లి పేటకు చెందిన వెల్లి అప్పలనాయుడు అయ్యప్ప ఆలయ నిర్మాణమునకు 50 వేల రూపాయలన్నా వితరణగా ఇచ్చారు. ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబెర్స్ అప్పికొండ అధిబాబు, ఎస్‌విజి శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణుమూర్తి, దాశారి రవిశంకర్ దిలీప్ కుమార్ ధనుక, ఒమ్మి రమేష్ గురుస్వామి గుడ్ల శ్రీనివాసరావు, గొల్ల స్వామి, కడగల సూర్యారావు,నాగులకు లకు స్లాబ్ నిమిత్తం ఇసుకను ఇస్తాను అన్నారు.

అట్టాడ వారి రజస్వల కార్యక్రమంనకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామ్ మల్లిక్ నాయుడు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో జి.మర్రివలస పంచాయితీ మధుర గ్రామమైన శివందొర వలస గ్రామనికి చెందిన టిడిపి కార్యకర్త ఆయన అడ్డా వెంకట్ నాయుడు కుమార్తె అయిన మౌనిక రజస్వర కార్యక్రమంలో పాల్గొని మౌనిక ను ఆశీర్వదించరు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు టి. సన్యాసినాయుడు సీనియర్ నాయకులు కోట్ల మోతీ నాయుడు, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కే. ధనంజయ ముదునూరు భాస్కర్ రాజు, చల్లా చిన్న అప్పలనాయుడు, టిడిపి యువ నేత చల్లా శ్రీరామ్, మండల ఆదినారాయణ యువత తదితరులు పాల్గొన్నారు.

విత్తన షాపులను తనిఖీ చేసిన సబ్ డివిజన్ అధికారి విజయ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కొత్తవలస సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్. విజయ శృంగవరపుకోట మండలంలో ఉన్న విత్తన షాపులను బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా విత్తన షాపులలో రిజిష్టర్లు, స్టాకును తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా షాపులలో రిజిస్టర్లు సరిగ్గా లేకపోవుట వలన కోరమండల్ ఇంటర్నేషనల్ ట్రేడర్స్, శ్రీబాలాజీ ట్రేడర్స్ అమ్మకాలు నిలుపుదల చేశారు. ఆ షాపుల్లో 1,48,354/- విలువ గల స్టాకు ఉందని తెలియజేసారు. అనంతరం మండలం లోని గోపాలపల్లి గ్రామంలో నిర్వహించిన సీసీఆర్సీ క్యాంపయిన్ కి ఏడీఏ విజయ హాజరయ్యారు. సీసీఆర్సీ కార్డులను పంపిణీ చేసి కార్డుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర, వీఏఏ రవి, వీఆర్వీ రైతులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను తహాశీల్దారు పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం : మండలం లో బుధవారం తెర్లాం తహసీల్దార్ మండల కేంద్రం లో దాసరబంద కు వెళ్లే నీటి వాగుపై అక్రమ కట్టడాలను తహసీల్దార్ తన బృందం తో పరిశీలించారు. ఇవి జిరాయితీ కాదని, నీరు పారే వాగు పై అక్రమ కట్టడాలు వాస్తవమే అని తహసీల్దార్ అన్నారు. ఈ పరిశీలించిన నివేదిక ఫైల్ ను ఆర్ డి ఓ కు పంపిస్తామని, అక్రమ కట్టాడాలు పై వారు తెలిపిన అదేసాలు మేరకు తదుపరి చర్యలు చెప్పడతామని తాసీల్దార్ రాజ్యలక్ష్మి విలేకర్ల తో తెలిపారు. వారి తో పాటు హేచ్ డి టి, ఇరిగేషన్ ఏ ఈ, ఏ ఈ పి ఆర్ మరియు మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

తోటపల్లి కాలువ వద్ద జంగిల్ క్లియరెన్స్

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో ఆమెటి గ్రామంలో తోటపల్లి కాలువ జంగిల్ క్లియరెన్స్‌ను ఎమ్మెల్యే బేబీ నాయన ఆధ్వర్యంలో కొరటం గొలుగువలస వరకు జంగిల్ క్లియరెన్స్ చేయడం జరుగుతుంది స్థానిక రైతులు తెలిపారు.

ఎన్ డి ఆర్ ఎఫ్ అవగాహన సదస్సుకు విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి : జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఇన్స్పెక్టర్ శశాంత్ కుమార్ బెహరా, 10వ బెటాలియన్ ఎన్‌డి ఆర్ ఎఫ్ ఆర్ ఆర్ సి విశాఖపట్నం వారిఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ విపత్తులపై తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. తాసిల్దార్ త్రినాథ్ నాయుడు ఆదేశాల మేరకు డిటి చిన్నారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో గల గ్రామ సర్పంచులకు ఎంపీటీసీ సభ్యులకు గ్రామ రెవిన్యూ అధికారులకు విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.

గంట్యాడ పశువైద్యశాలను సందర్శించిన జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ వైవి రమణ



విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ పశు వైద్యశాలను సందర్శించిన సంయుక్త సంచాలకులు డాక్టర్ వైవి రమణ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు వర్షాకాలం ముందే సీజనల్ వ్యాధులు రాకుండా ముందుగా జాగ్రత్త పడాలని రైతులకు అవగాహన కల్పించారు తెల్ల ఆవులకు గేదెలకు జబ్బ వాపు వ్యాధి గొంతు వాపు వ్యాధిరాకుండా ముందు జాగ్రత్త చర్యగా టీకాలు వేయించుకోవాలని రైతులు అవగాహన కల్పించారు. జూలై ఆరువ తేదీన ప్రపంచ జోనో సిస్ దినోత్సవమును అన్ని ఆసుపత్రుల్లో నిర్వహించవలెనని మరియు రైతులు పెంపుడు కుక్కల యజమానులకు జునొసిస్ వ్యాధుల నివారణకు చర్యలు వివరించడమైనది పిచ్చికుక్క వ్యాధి నిర్వాహక టీకాలు యాంటీ రేబిస్ ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. జూలై 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు రైతులు తో పశుగ్రాస వారోత్సవ వాలు నిర్వహించి పశు గ్రాస సాగుపై మరియు షాప్ కట్టర్ వినియోగం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం జరుగుతుందన్నారు.